
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3
శ్రీకాకుళం
జిల్లా వార్తలు
మంగళవారం 26 మార్చి 2024



కారులో తరలిస్తున్న
రూ.2 లక్షల నగదు సీజ్

సరుబుజ్జిలి: మండలంలోని ఆలికాం-బత్తిలి ప్రధాన రహదారిపై అమృత లింగానగరం వద్ద ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహించిన తనిఖీల్లో ఓ కారులో తీసుకెళుతున్న రూ.2లక్షల నగదు పట్టుబడినట్టు స్థానిక ఎస్‌ఐ బి.నిహార్ తెలిపారు. సరుబుజ్జిలి, బూర్జ మండలాల ఎఫ్‌ఎస్‌టీ బృందం చీమల వెంకటరావు ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. హిరమండలం నుంచి శ్రీకాకుళం వెళుతున్న కారును ఆపి తనిఖీ చేయగా హిరమండలం వ్యాపారి రత్నాల రమామోహన్‌కు చెందిన రూ.2లక్షల నగదు పట్టుబడింది. ఎఫ్‌ఎస్‌టీ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నగదుతో పాటు కారును కూడా సీజ్ చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.


నగదుతో పట్టుబడ్డ కారు

కోడ్ వచ్చి పదిరోజులైనా..

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి పది రోజులైనా జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ రాజకీయ నాయకుల ఫొటోలు, స్టిక్కర్లు, పోస్టర్లు, హోర్డింగులు

● జిల్లాలో అంతంతమాత్రంగానే అమలు ● ఇంకా తొలగించని సీఎం ఫొటోలు, స్టిక్కర్లు ● అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

ఎక్కడా ఉండకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లా అధికారులు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో చాలాచోట్ల సీఎం జగన్ ఫొటోలు, బ్యానర్లు, స్టిక్కర్లు, వైసీపీ జెండాలను ఇంకా తొలగించ లేదు.

● **ఆమదాలవలస:** మండలంలోని తోటాడ గ్రామంలో ఏర్పాటు చేసిన బెంచీలకు వైసీపీ రంగులు వేసి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. సరుబుజ్జిలి మండలం నందికొండ జగనన్న కాలనీలో మంజూరు చేసిన విద్యుత్ మీటర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫొటోలు దర్శనమిస్తున్నాయి. గృహ నిర్మాణశాఖ ద్వారా మంజూరైన పక్కా భవనాలకు సంబంధించిన శిలాఫలకాలను కూడా అలాగే వదిలేశారు.

● **పలాస రూరల్:** మండలంలోని మహాదేవపురం, తదితర గ్రామాల్లో భూరక్ష పేరుతో పొలాల్లో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లపై వైఎస్ఆర్ జగనన్న పేర్లు ఉన్నాయి. ఈ హద్దు రాళ్లకు కోడ్ వర్తించదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

● **బూర్జ:** డొంకలపర్త, తదితర గ్రామాల్లో చాలా గృహాలకు అతికించిన మా నమ్మకం నువ్వే జగన్ సిక్కర్లను అధికారులు తొలగించలేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అధికారు లు అమలు చేయాలని పలువురు కోరుతున్నారు.

● **వజ్రపుకొత్తూరు:** మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్ర వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల ప్రచార పోస్టర్‌ను ఇంతవరకు తొలగించలేదు. అలాగే ఈ భవనానికి సంబంధించిన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని కూడా నిర్లక్ష్యంగా వదిలేశారు. కాగితాలు గానీ, గుడ్డను గానీ కప్పలేదు. ఈ శిలాఫలకంపై సీఎం జగన్, మంత్రి సీదిరి, ఇతర వైసీపీ నాయకుల పేర్లు కనిపిస్తున్నాయి.

● **జలుమూరు:** పౌర సరఫరాల గిడ్డంగుల నుంచి మండలంలోని గోదాములకు బియ్యం తీసుకున్తున్న లారీల ముందు భాగంలో వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి, జగన్ ఫొటోలతో ఉన్న స్టిక్కర్లను అతికించి ఉన్నాయి. ఈ స్టిక్కర్లను అధికారులు తొలగించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

శిలాఫలకాలను కూడా అలాగే వదిలేశారు. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


జలుమూరు: లారీపై జగనన్న స్టిక్కర్లు


ఆమదాలవలస: తోటాడలో వైసీపీ రంగులతో ఉన్న బెంచీలు


సరుబుజ్జిలి: నందికొండ జగనన్న కాలనీలో విద్యుత్ మీటర్లపై సీఎం స్టిక్కర్



వజ్రపుకొత్తూరు: రైతుభరోసా కేంద్రం వద్ద ప్రచార బోర్డు, శిలాఫలకం




పలాసరూరల్: మహాదేవపురం వద్ద పొలాల్లో జగనన్న భూరక్ష హద్దురాళ్లు


బూర్జ: డొంకలపర్తలో ఇంటి గోడపై జగన్ బొమ్మ

హోలీ.. రంగేళి

● జిల్లా వ్యాప్తంగా వేడుకలు

జిల్లాలో సోమవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని.. వేడుకలు చేసుకున్నారు. యువత, చిన్నారులు, మహి ళలు రంగులు పూసుకుని.. నృత్యాలతో హోరెత్తించారు. ప్రధానంగా జిల్లాలో స్థిరపడిన మార్వాడీ కుటుంబాలు సందడి చేశాయి. శ్రీకాకుళం నగరంలో మార్వాడీ సంఘ ప్రతినిధి బాబూలాలే ఆధ్వర్యంలో న్యూకాలనీ ఎస్ఆర్ఎంటీ బిల్డింగ్ ఎదుట హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. చిన్నా, పెద్దా అన్న వయోభేదం లేకుండా వేడుకగా హోలీని జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో మనోజ్, అమిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

-శ్రీకాకుళం కల్చరల్


పాతపట్నంలో విద్యార్థుల సందడి


పోలాకి వసతిగృహంలో..


శ్రీకాకుళం నగరంలో మార్వాడీ మహిళల నృత్యం

కూటమి విజయమే లక్ష్యం

● సమష్టిగా కృషి చేద్దాం
● వైసీపీ పాలనకు చరమగీతం పాడుదాం
● సమన్వయ కమిటీ సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల పిలుపు

అరసవల్లి, మార్చి 25: 'ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయమే లక్ష్యంగా సమష్టిగా పని చేద్దాం. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదాం' అని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కొత్తరోడ్డు వద్ద ఓ ఫంక్షన్ హాల్‌లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, తదితరులు మాట్లాడుతూ.. జిల్లా, పార్లమెంటరీ, నియోజకవర్గ, మండల స్థాయిల్లో కూటమికి సంబంధించి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. తదనుగుణంగా సమావేశాలు నిర్వహించి ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. వైసీపీ రహిత రాష్ట్రమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని, నేటి నుంచే ప్రచారం ప్రారంభించాలని అన్నారు. జెండాలు వేరైనా అందరి అజెండా మాత్రం ఒకటేనని, అది పూర్తి విజయం సాధించడమేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం, నరసన్నపేట, పలాస శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బి.ఉమామహేశ్వరరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, నాయకులు పూడి తిరుపతిరావు, శవ్వాన ఉమామహేశ్వరి, పేడాడ రామ్మోహనరావు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


సమైక్యతను చాటుతున్న కూటమి నాయకులు


హాజరైన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు

వైభవంగా డోలోత్సవాలు

● పలు ఆలయాల్లో నిర్వహణ ● స్వామివార్లను దర్శించుకున్న వేలాది మంది భక్తులు


వేంకటేశ్వర స్వామికి చక్రతీర్థ స్నానాలు నిర్వహిస్తున్న భక్తులు

జిల్లాలో ప్రసిద్ధి చెందిన అరసవల్లి సూర్యరాయణ స్వామి, శ్రీకూర్మనాథుని, శ్రీముఖలింగేశ్వరుని, శ్రీచక్రధర పెరుమాళ్ల, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం డోలోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివార్ల ఉత్సవమూర్తులకు తిరువీధి నిర్వహించారు. ప్రత్యేక పూజలు, విశేష అర్చనలు జరిపించారు. వేలాది మంది భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు.

వంశధార తీరం.. భక్తజన సందోహం

హిరమండలం: వంశధార నదీ తీరం.. భక్త జనసంద్రమైంది. హిర మండలం మేజర్ పంచాయతీ సుభలయి మెట్టపై వెలసిన వేంకటేశ్వర స్వామి చక్రతీర్థ స్నానాలు వంశధార నదిలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన డోలోత్సవాల్లో భాగంగా చివరి రోజున శ్రీభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై ఊరేగించారు. చక్రతీర్థ స్నానాలకు కొత్తూరు, పాతపట్నం, ఎల్.ఎన్.పేట, హిరమండలం మండలాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రావడంతో వంశధార నదీ తీరం జన సంద్రంగా మారింది. కొత్తూరు సీఐ ఆర్.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో హిరమండలం ఎస్ఐ జి.నారాయణస్వామి తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

సూర్యనారాయణ స్వామి ఆలయంలో..

అరవసల్లి, మార్చి 25: ప్రత్యక్షదైవం, ఆరోగ్యప్రదాత సూర్యనారాయణ స్వామివారి డోలోత్సవం కన్నుల పండుగ్గా జరిగింది. ఉదయం 6.30 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు ఆధ్వర్యంలో ఉషా, ఛాయా, పద్మినీ సమేత సూర్యనారాయణ స్వామివారి ఉత్సవ మూర్తులను తిరువీధి మహోత్సవం నిర్వహించారు. అనంతరం అరసవల్లి రోడ్డులోని చిన్నతోటలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవమూర్తులను ఉంచి విశేష అర్చనలు, బుక్కా భర్గుండతో, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 11.30 గంటల సమయంలో మరలా ఉత్సవమూర్తులను వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ తిరిగి ఆలయంలోకి తీసుకువచ్చి, ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆదిత్యుని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఎస్.చంద్రశేఖర్, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు, అర్చకులు ఇప్పిలి సాందీపశర్మ, తదితరులు పాల్గొన్నారు.


వంశధారలో పార్వతీ పరమేశ్వరులకు మంగళస్నానాలు ఆచరిస్తున్న అర్చకులు

శ్రీముఖలింగేశ్వరునికి మంగళస్నానాలు..

జలుమూరు: శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలకు వంశధార నదిలో మంగళ స్నానాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ఆలయ ధర్మకర్త పర్లాకిమిడి రాజు పేరున ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రాలు ధరించి పూలమాలలతో అలంకరించారు. ప్రత్యేక పల్లకిలో ఆసీనులను చేసి వంశధార నదికి తీసుకెళ్లి మంగళస్నానాలు చేయించారు. అర్చకులు నారాయణమూర్తి, వెంకటాచలం, శివ, రవి, అప్పారావు, శ్రీకృష్ణ, దేవదాయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు..

గార: ప్రసిద్ధ శ్రీ కూర్మనాథుని డోలోత్సవాల్లో భాగంగా భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. తొలుత ఈవో గురునాథరావు, ప్రధాన అర్చకులు సీతారామ నరసింహాచార్యులు, ఇతర అర్చక స్వాముల ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ మూర్తులను మేళతాళాలతో తిరువీధి నిర్వహించి గ్రామ సమీపంలోని డోలో మండపానికి తీసుకువెళ్లారు. అక్కడ ఊయల్లో ఉత్సవమూర్తులను ఉంచి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు విజయనగరం పూసపాటి గజపతుల గోత్రనామాలు బుక్కా, భర్గుండలతో పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను ఆలయానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు.


అరసవల్లి: ఉత్సవమూర్తులకు విశేష అర్చనలు నిర్వహిస్తున్న దృశ్యం


గార: కూర్మనాథుని తిరువీధిలో పాల్గొన్న భక్తులు

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

● బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం


జలుమూరు: కండువాలువేసి ఆహ్వానిస్తున్న బగ్గు రమణమూర్తి


కొత్తూరు: టీడీపీ నాయకులతో మాట్లాడుతున్న గోవిందరావు


పలాస: ర్యాలీలో పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు, శిరీష

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం జిల్లాలో పలుచోట్ల బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలపై టీడీపీ నాయకుల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అలాగే పలాసలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అభిమానులు నీరాజనం పలికారు. కాగా పలు చోట్ల వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు.

పలాసలో టీడీపీ ర్యాలీ

పలాస: పలాస నియోజకవర్గం టీడీపీ టిక్కెట్ గౌతు శిరీషకు ప్రకటించిన తర్వాత తొలిసారిగా జంటపట్టణాల్లోకి సోమవారం సాయంత్రం ఎంపీ రామ్మోహన్‌నాయుడుతో కలిసి అడుగుపెట్టారు. దీంతో వారికి నియోజకవర్గం నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. జాతీయరహదారి కోసంగిపురం జంక్షన్ నుంచి కాశీబుగ్గ-పలాస మీదుగా శాసనంలో ఉన్న టీడీపీ కార్యాలయం వరకూ నాలుగుకిలోమీటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక వాహనంపై ఎంపీరామ్మోహన్‌నాయుడు, శిరీషతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కూడా వాహనంపై ప్రజలకు అభివాదం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యార్లగడ్డ వెంకన్నచౌదరి, వజ్జ బాబూరావు, పీరుకట్ల విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావుయాదవ్, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, టంకాల రవిశంకర్‌గుప్తా, శాసనపురి మురళీకృష్ణ పాల్గొన్నారు.

శ్రీముఖలింగం, కరకవలస గ్రామస్థులు చేరిక

జలుమూరు: శ్రీముఖలింగం, కరకవలస గ్రామాలకు చెందిన పలువురు టీడీపీలో చేరారు. శ్రీముఖలింగం వార్డు సభ్యుడు జలుమూరు జగదీశ్వరరావు, కరకవలసకు చెందిన బొంగు వెంకన్న తన అనుచరులతో చేరగా, వారికి నరసన్నపేట నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో టీడీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో శ్రీముఖలింగం, కరకవలస సర్పంచ్‌లు తమ్మన్నగారి సతీష్, గురుబెల్లి వెంకటరమణ, టిడిపి నాయకులు తర్ర బలరాం, పొన్నాడ దాలయ్య, దేవ, బైరి భాస్కరరావు పాల్గొన్నారు.

పాతపట్నంలో జెండా ఎగురవేద్దాం: గోవిందరావు

కొత్తూరు: రానున్న ఎన్నికల్లో కలిసి పనిచేసి పాతపట్నంలో టీడీపీ జెండా ఎగురవేద్దామని నియోజకవర్గ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. కొత్తూరులో టీడీపీ మండలాధ్యక్షుడు మాతల గాంధీ, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాసునాయుడు, మాజీ సర్పంచ్ ఎద్దు కన్నంనాయుడు, పెద్దిన కులశేఖర్ ఆల్వార్‌లను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయానికి తోడ్పడాలని గోవిందరావు కోరారు.

● **జలుమూరు (సారవకోట):** టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షుడు కత్తిరివెంకటరమణ తెలిపారు. మండలంలోని అక్కివలస, శివరాంపురం, మాకివలసల్లో బాబుష్యూరిటీ-భవిష్యత్‌గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో టీడీపీనాయకులు దామ వెంకటనారాయణ, జుత్తు నారాయణరావు, ఆనందరావు, పి.నందకిశోర్,జయరాంపాల్గొన్నారు.

● **నరసన్నపేట:** వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్నిరంగాల్లో అభివృద్ధి దిగజారిపోయిందని టీడీపీ రాష్ట్ర రైతు విభాగపు కార్యదర్శి జల్లు చంద్రమౌళి ఆరోపించారు. ఉర్లాం, నరసన్నపేటలోని ఆదివారపుపేటలో సూపర్‌సిక్స్ పథకాలపై టీడీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బోయన ఆనంద్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలగ ప్రహర్ష, గోపి పాల్గొన్నారు.

● **సంతబొమ్మాళి:** టీడీపీతోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు,రెడ్డి అప్పన్న తెలిపారు. మండలంలోని గోవిందపురం పంచాయతీ పరిధిలోగల సవరపేట,జొన్నలపాడుల్లోసూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో నాయకులు మెండ సాయిరాం,కూశెట్టి భానుప్రకాష్, సూరాడ ధనరాజ్, వారాధి చంటి, సువ్వారి ప్రసాద్ పాల్గొన్నారు.

● **నందిగాం:** చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు పి.అజయ్‌కుమార్, ఎం.బాలకృష్ణ తెలిపారు. మండలంలోని పోలవరం, మాలపేట, దిమిలాడ తదితర గ్రామాల్లో సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహనకల్పించారు.కార్యక్రమంలో టి.ఉమామహేశ్వరరావు, ఎం.నాగరాజు, ఎం.సింహాచలం, కె.ధర్మారావు, టి.సింహాద్రినాయుడు, ఎస్.వైకుంఠరావు, నాగరాజు, వి.గిరిబాబు పాల్గొన్నారు.

● **టెక్కలి:** సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు అనివార్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బగాది శేషగిరి తెలిపారు. అయోధ్యపురంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు నిర్వహించాయి. ఈసందర్భంగా మాట్లాడుతూ వైసీపీహయాంలో అన్ని ధరలు పెరిగాయని, సామాన్యుడి జీవితం గుదిబండలా మారిందని తెలిపారు. నిర్మాణరంగాన్ని ఐదేళ్లలో కుదేలుచేశారని, ఇసుక ధరలు పెంచేసి కార్మికులకు పనులు దొరక్కుండా చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే వేధించడం, కేసులుపెట్టడం పరిపాటిగా మారిందని విమర్శించారు.

దోపిడీ విధానాలపై పోరాడాలి

● ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంకల పాపయ్య


మామిడిపల్లిలో భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పలాస రూరల్:దోపిడీ విధానాలపై భగత్‌సింగ్‌ను ప్రేరణగా తీసుకొని పోరాటంచేయాలని ఏఐకేఎంఎస్ జిల్లాఉపాధ్యక్షుడు వంకల పాపయ్య పిలుపునిచ్చారు. సోమవారం పలాస మండలంలోని మామిడిపల్లిలో ప్రగతిశీల యువజనసంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ సంస్మరణ వారోత్సవంలో భాగంగా భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామ్రాజ్యవాద విధానాలకు స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో నిరంతరం పోరాటం చేసిన విప్లవవీరుడు భగత్‌సింగ్ అని తెలిపారు. నాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భగత్‌సింగ్ పోరాడారని, ప్రస్తుతం సామ్రాజ్యవాద దేశాలు భారతదేశాన్ని వలసదేశంగా మార్చుకొని భారత ప్రజలపై దోపిడీ సాగిస్తున్నా నేటి ప్రభుత్వాలు వారికే ఒత్తాసు పలకడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు నర్తు దానేసు, జుత్తు కృష్ణారావు, భారత కార్మికసంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సాగర్‌ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆగిఉన్న లారీని మరో లారీ ఢీకొని..

● క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్ ● బయటకు తీసిన పోలీసులు


క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్‌ను బయటకు తీస్తున్న పోలీసులు

టెక్కలి: జాతీయరహదారి కె.కొత్తూరు సమీపంలో సోమవారంమధ్యాహ్నంపలాస నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న లారీని అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న మరో లారీ ఢీకొంది. దీంతో వెనుక లారీ క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్ చందన్ ఇరుక్కున్నాడు. దీంతో ఆందోళనకు గురైన డ్రైవర్ కేకలు వేశాడు. సమీపంలో ఉన్న ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుంది.ఈలోగా పోలీసులు, స్థానికులు గాయపడిన చందన్‌ను క్యాబిన్ నుంచి తీసేందుకు అరగంటపాటు శ్రమించారు. చందన్‌ను బయటకు తీసి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు టెక్కలి పోలీసులు కేసు నమోదుచేశారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

● కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

కొత్తూరు: ఎన్నికలవిధుల్లో అలసత్వ వహిస్తే నిబంధనలు మేరకు చర్యలు తప్పవని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని అడ్డంగి పోలింగ్‌కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు.ఓటర్లకు అవసరమైన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడానికి వీలుగా అవసరమైన ర్యాంప్ లేకపోతే ఏర్పాటుచేయాలని తెలిపారు. కర్లెమ్మవద్ద ఏర్పాటు చేసిన అంతర జిల్లా చెక్‌పోస్టు తనిఖీ చేశారు. ఎన్నికలు పురస్కరించుకుని నగదు పంపిణీకి అవకాశం ఉండడంతో ప్రతి వాహనానికి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికల నియమాళికి విరుద్ధంగా అక్రమంగా తరలించే నగదు, మద్యం, కానుకల రవాణాను అరికట్టాలని తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50 వేలు మించి నగదు లభ్యమైతే సీజ్ చేసి అధికారులకు అప్పగించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఈవోఆర్‌డీ కృష్ణారావు, ఎస్ఐ అహ్మద్ పాల్గొన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తే చర్యలు

ఎల్.ఎన్.పేట:ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా విధులను నిర్వహించిన వారిపై శాఖాపరంగా చర్యలు చేపడతామని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ రాణిఅమ్మాజిని పోలింగ్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్ని కల్లో ప్రతి ఓటరూతమ ఓటుహక్కును వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఆయనతోపాటు ఆర్ఐ గవరయ్య పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎంసీసీ అమలుచేయాలి

హిరమండలం: మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్‌ను(ఎంసీసీ) పకడ్బందీగా అమలు చేయడంపై దృష్టి సారించాలని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ తెలిపారు. పాతహిరమండలం పోలింగ్ స్టేషన్ పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లో వచ్చిం దని, ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని తెలిపారు. షెడ్యూల్ విడుదల నుంచి నోటిఫికేషన్ వరకు మధ్య సమయంలో ఎంసీసీ అమలుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రతి నియోజకవర్గంలోని ఆర్వోల హెడ్‌క్వార్టర్‌లో కమాండ్ రూమ్ ఏర్పాటుచేశామని, అవి 24 గంటలు అవి పనిచేస్తాయని చెప్పారు. సీ-విజిల్ యాప్ నుంచి వచ్చిన ఫిర్యాదులు 100 నిమిషాల్లో, 1950 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు ఇచ్చినా 24 గంటల్లో పరిష్కరిస్తామని తెలిపారు. ఆయనతో పాటు తహసీల్దార్ సుధాకర్ ఉన్నారు


పాత హిరమండలంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

● జీడి సంఘం నాయకుల డిమాండ్


మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న జీడిసంఘం నాయకులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని అనకాపల్లికి చెందిన జీడిరైతులు కూర్మారావు, మోహనరావు ఎలుగుబంటిదాడిలో గాయపడి మృతిచెందడంతో ఆ కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జీడిసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మృతుల కుటుంబాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎలుగుబంట్ల దాడిలో ప్రజలు మృత్యువాత పడుతున్నా ప్రభుత్వం తూతూ మంత్రంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు టి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎలుగుబంట్ల దాడిలో మృతి చెందిన కుటుంబాలకు వెంటనే ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మోట్టూరు ఎంపీటీసీ సుందరమ్మ, వినోద్, గురయ్య పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s SHRIRAM FINANCE LIMITED శ్రీకాకుళం బ్రాంచి శ్రీకాకుళం-II వారు ఇచ్చిన లీగల్ ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని గుర్లపు రాజీవ్ S/o గుర్లపు భాస్కరరావు వీరి యొక్క ప్రాపర్టీని షూరిటీగా తీసుకొని వీరికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి హక్కులు, దావాలు, క్రయములు, లీజులు, అగ్రిమెంటులు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి ఏడు దినములలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియచేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులుకారు.

షెడ్యూలు : శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం మండలం, శ్రీకాకుళం సబ్ రి॥ యిలాఖా శ్రీకాకుళం మున్సిపాలిటీ పరిధిలో గల అర్జీనిపురం గ్రామం, సాలీవీధి సర్వేనెం. 531రులో తూ॥ప॥లకు 45అ॥ లేక 13.72మీ॥లు, ఉ॥ద॥లకు 14.6అ॥లు లేక 4.45మీ॥ అనగా 73చ॥గ॥లు లేక 61.32చ॥మీ॥లు కొలతలు గల ఖాళీ స్థలముపై తూ॥ప॥లకు 45అ॥ ఉ॥ద॥లకు 12.6అ॥లు అనగా 567చ॥అ॥లుతో గల గ్రౌండ్‌ఫ్లోర్‌న్ను దీనిపై తూ॥ప॥లకు 45అ॥ ఉ॥ద॥లకు 12.6అ॥లు అనగా 567చ॥అ॥లుతో గల అసెస్మెంట్ నెం. 1085000906రు, డోర్‌నెం. 2-2-87/1రు, హెచ్.యస్.సి.నెం 41339రుతో గల ఫస్ట్‌ఫ్లోర్‌తో గల ఆర్.సి.సి.డాబా ఇంటికి హద్దులు: తూ: కొరాద రామసత్యన్నారాయన గారి డాబా ఇల్లు, ద: మాదాబత్తుల శ్రీనివాసరావు గారి డాబాయిల్లు, ప: రోడ్డు, ఉ: కోరాద రామసత్యన్నారాయణ గారి డాబాయిల్లు.

టి.బాల మురళీకృష్ణ, అడ్వకేట్
డోర్ నెం.11-6-59, కొల్లా వారి వీధి, శ్రీకాకుళం
సెల్: 9247315759

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న ఆర్వో అప్పారావు

ఎల్.ఎన్.పేట:రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పాతపట్నం అసెంబ్లీ నియోజ కవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.అప్పారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ రాణిఅమ్మాజి, డీటీ రషీద్‌అహమ్మద్, ఎస్ఐ బి.నిహార్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల కమిషన్ శాఖాపరంగా సంబంధిత అధికారులు చేపట్టవలసిన నిబంధనలను ఆయాశాఖాధికారులకు విడుదల చేసినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలవద్ద ఓటర్లుకు కనీస సదుపాయాలు కల్పించాలన్నారు.

కబడ్డీ విజేత బైరి

పోలాకి: మండలంలోని ప్రియాగ్రహారంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీపోటీల్లో బైరి జట్టు విజేతగా నిలిచింది. 25 జట్లు పాల్గొన్న ఈ పోటీల ఫైనల్ సోమవారంరాత్రి జరిగింది.విజేతగా నిలిచిన బైరి జట్టు రూ.ఏడు వేలు అందజేశారు. రన్నర్‌గా నరసన్నపేట సెవెన్‌లైన్స్, కొల్లిపాడు తృతీయ,కొండపోలవలస నాలుగో స్థానంలో నిలిచినట్లు యువజన సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ బెవర నూకరాజు, ఎంపీటీసీ ప్రసాదరావు, మాజీ సర్పంచ్ లావేటికృష్ణ, వేదుల ఫణీంద్రశర్మ బహుమతులు అందచేశారు.

భార్యను గాయపరిచిన భర్త

నందిగాం: మండలంలోని ఉయ్యాలపేట గ్రామానికి చెందిన గాలి కుమారిని భర్త గాలి కృష్ణారావు రాయితో గాయపరిచినట్లు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహ్మద్ అహ్మద్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు..గ్రామదేవత ఉత్సవాలు పురస్కరించుకొని భర్తతో దూరంగా ఉన్న కుమారిని పెద్దల సమక్షంలో స్వగ్రామానికి రావాలని ఫోన్‌ద్వారా పిలుపుచేశారు. విశాఖపట్నంలో కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్న కుమారి కుమార్తె,కుమారుడితో స్వగ్రామానికి వచ్చింది. గ్రామంలో అమ్మవారికి ముర్రాటలు ఇచ్చి వెళ్తుండగా, ఆమె తలపై రాయితో భర్త గాలి కృష్ణారావు కొట్టి గాయపరిచాడు. ఈమేరకు ఆమె సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. బాధితురాల్ని చికిత్సనిమిత్తం టెక్కలిఆసుపత్రికి తరలించారు.

24 కేజీల గంజాయి స్వాధీనం

పాతపట్నం:పాతపట్నం ఆర్టీసీకాంప్లెక్స్ సమీపంలో ఆంధ్రా-ఒడిశారాష్ట్రాల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద సోమవారం 24 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహమ్మద్ యాశిన్ తెలిపారు. ఇక్కడ పోలీసులు నిర్వహించిన వాహనతనిఖీల్లో పాసింజర్ ఆటోలో గంజాయి తరలిస్తున్న ఒడిశాలోని గజపతి జిల్లా మోహన బ్లాక్‌లో అడవకు చెందిన నలుగురు పట్టుబడినట్లు చెప్పారు. వీరిని నరసన్నపేట కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

ముగిసిన డోలోత్సవాలు

● రట్టిలో పోటెత్తిన భక్తులు
● కుటుంబ సభ్యులతో సముద్ర స్నానాలు


డోలోయాత్రలో బారులుతీరిన భక్తులు

హరిపురం:మందస మండలంలోని రట్టిలో ఐదురోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న వల్లభనారాయణ స్వామి డోలోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా పరిసరాలు వల్లభనారాయణస్వామి నామస్మరణతో మార్మోమోగాయి. వేకువజామునుంచే ఆలయానికి వేలాది మంది భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకు నేందుకు, తలనీలాలు సమర్పించేందుకు కిలోమీటర్లు మేర భక్తులు బారులుతీరారు. ఈవో పి.ప్రభాకరరావు, పూజారులు ప్రహ్లాదు, నీలకంఠం ఆధ్వర్యంలో స్వామి తిరువీధి నిర్వహించారు. అనంతరం కలశలో అమృతపానకం తయారుచేసి స్వామివారికి నైవేద్యం పెట్టారు.కాగాకోరిన కోర్కెలుతీర్చేకల్పవల్లిగా పేరొందిన వల్లభనారాయణ స్వామి వారిని దర్శించుకొని ధ్వజస్తంభానికి ఆలింగనం చేసుకుంటే సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని ఇక్కడి భక్తుల నమ్మకం. దీంతో వేలాదిమంది నూతన జంటలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది కుటుంబసభ్యులతో కలిసి సముద్ర స్నానాలు చేయడంతో తీరంలో సందడి నెలకొంది.ఆలయం ఎదుట విశాలమైన కొబ్బరితోటల్లో వంటలుచేసి భోజనాలు చేయడం ఇక్కడి ఆనవాయితీ.ఒడిశా నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయంపరిసరాలు కిటకిటలాడాయి.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వివేకనందా యువజన సంఘ సభ్యులు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మందస ఎస్ఐ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మెళియాపుట్టిలో ..

మెళియాపుట్టి:మెళియాపుట్టిలోని వేణుగోపాలస్వామి డోలోయాత్ర ప్రారంభమయ్యింది. ప్రతిఏటా తొమ్మిదిరోజులపాటు నిత్యపుజలు నిర్వహిస్తారు. సోమవారం నుంచి యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గోపీనాథ్ రథో తెలిపారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో ఈ ఆలయం ఉండడంతో ఇరురాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శించుకుంటారని చెప్పారు.

భక్తిశ్రద్ధలతో చెన్నకేశవస్వామి ఉత్తర దర్శనం

పోలాకి: ప్రియాగ్రహారంలో కొలువుదీరిన లక్ష్మీ చెన్నకేశవస్వామి ఉత్తర ద్వార దర్శనం సోమవారం ఆలయకమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం మగ, ఆదివారం పడియా, సోమవారం ఉత్తర ద్వారదర్శనం నిర్వహించామని పురోహితులు సాయికిరణ్, శ్రీనాథ్‌బాబు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఉత్తరద్వార దర్శనం ఉత్తవమూర్తులను ఆలయం వరకూ పల్లకిలో ఊరేగింపుతో ముగిసింది. కార్యక్రమంలో సర్పంచ్ బెవరనూకరాజు, ఎంపీటీసీ ప్రసాదరావు, మాజీ సర్పంచ్ లావేటికృష్ణ, యువజన సంఘం, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గీతామందిరంలో కుంకుమ పూజలు


కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు

నరసన్నపేట: స్థానిక గీతా మందిరంలో పాల్గుణ శుద్ధ పౌర్ణమి పురష్కరించుకుని సోమవారం మందిరం వ్యవస్థాపకుడు పీసపాటి సూరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహిళలు పాల్గొని కుంకుమార్చనలు, అభిషేకాలు చేశారు.

రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిన జగన్

● నరసన్నపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి

నరసన్నపేట:రాష్ట్రాన్ని డ్రగ్స్‌కుఅడ్డాగా సీఎం జగన్‌మార్చేశారని నరసన్నపేట నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఆరోపించారు. సోమవారం నరసన్నపేట టీడీపీకార్యాలయంలో కర్నూలుజిల్లాలో చేనేతకుటుంబం పాలసుబ్బారావు ఆత్మహత్యకు కారణమైన వైసీపీ నాయకుల తీరుపై కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో సామాజిక న్యాయం జర గలేదని, బీసీలు, దళితులపై హత్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుని భూములు అధికార పార్టీ నాయకులు ఆక్రమణతో ఆ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. బీసీలు, అణగారిన వర్గాలపై దాడులకు పాల్పడి బలవంతపు మరణాలకు జగన్‌రెడ్డియే కారణమన్నారు. యువత ఇప్పటికైనా గ్రహించి డ్రగ్స్‌కు అడ్డాగామార్చిన సీఎంను సాగనంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కత్తిరి వెంకటరమణ, దుంగ స్వామిబాబు, శిమ్మ చంద్రశేఖర్, బైరి భాస్కరరావు, గొద్దుచిట్టిబాబు, కింజరాపు రామారావు, బెవర శివ, ఉణ్ణావెంకటేశ్వరరావు, ఎంపీ అప్పలనాయుడు, సురవరపు తిరుపతిరావు, బోయన సతీష్, బోయన ఆనంద్, బలగ ప్రహర్ష, సీతాపతి , కూన రమేష్ పాల్గొన్నారు.

విశాఖకు డ్రగ్స్ సరఫరాలో వైసీపీ హస్తం: గోవిందరావు

కొత్తూరు: విశాఖకు డ్రగ్ సరఫరాలో వైసీపీ హస్తముందని పాతపట్నం నియోజకవర్గ టీడీపీఅభ్యర్థి మామిడి గోవిందరావు విమర్శించారు. సోమవారం కొత్తూరులో విలేకరుల తో మాట్లాడారు. మూడు రాజధానులు చేస్తామని చెప్పిన సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు. దేశంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికితే దాని మూలాలు ఆంధ్ర ప్రదేశ్‌కు ఉంటున్నాయని తెలిపారు.


శ్రీకాకుళం కల్చరల్: నగరంలో చిన్నారుల సందడి


ఆమదాలవలస: మార్వాడీ మిలన్ మంచ్ సంఘం ఆధ్వర్యంలో..


కవిటి: మండల కేంద్రంలో చిన్నారుల సందడి

సందడిగా హోలీ

హోలీ పండుగను సోమవారం జిల్లా వ్యాప్తంగా సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ, రంగునీళ్లు జల్లుకుంటూ సరదాగా గడిపారు. వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో హోలీ పండుగ నిర్వహించుకున్నారు. - ఆంధ్రజ్యోతి బృందం


ఇచ్ఛాపురం: హోలీ వేడుకల్లో క్రీడాకారులు, వాకర్స్


శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలో యువత..


మెళియాపుట్టి: చాపరలో హోలీ సందడి


ఇచ్ఛాపురం: అంగన్‌వాడీ కేంద్రంలో..


జలుమూరు: చెన్నాయివలసలో యువత, చిన్నారులు


టెక్కలి: హోలీ సంబరాలు జరుపుకుంటున్న యువకులు



పలాసరూరల్: హోలీ ఆంగ్ల అక్షర మాలలో సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు


నందిగాం: ఎగువ బీసీ కాలనీలో విద్యార్థులు, చిన్నారుల సందడి

కూర్మనాథుని సన్నిధిలో హైకోర్టు ఏజీ


ఏజీ దంపతులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

గార: శ్రీకూర్మంలోని కూర్మనాథుని సోమవారం ఉదయం హైకోర్టు అడ్వకేట్ జనరల్ పి.వేణుగోపాల్ దంపతులు దర్శించుకున్నారు. స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనం అందచేశారు. స్వామి వారి ప్రసాదాన్ని చిత్ర పటాన్ని ఆలయ ఈవో గురునాథరావు, ప్రధాన అర్చకులు సీతారామ నర్సింహాచార్యులు వారికి అందచేశారు.

వాహనాల తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న సీఐ

శ్రీకాకుళం క్రైం: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం టూటౌన్ సీఐ జి.ఉమామహేశ్వరరావు వాహనాల తనిఖీలు నిర్వహించారు. భైరవానిపేట, కొత్తరోడ్ సమీపంలోని జాతీయ రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎన్నికల తరుణంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎటువంటి సమాచారం ఉన్న పోలీసులకు, డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

ప్రత్యామ్నాయం ఆలోచించాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

అరసవల్లి: శ్రీకాకుళం నియోజకవర్గంలో పార్టీని రెండు గ్రూపులుగా విడగొట్టిన వ్యక్తిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా, టికెట్ ఇవ్వడం తీవ్ర నిరాశకు గురి చేసిందని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అరసవల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ దంపతులు మాట్లాడుతూ.. పార్టీ అధినాయకత్వం ఈ విషయంపై ప్రత్నామ్నాయ ఆలోచన చేయాలని కోరారు. అభిమానులు, కార్యకర్తలు చాలా నిరాశకు గురయ్యారని, వారి ఆశయాల మేరకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాదారపు వెంకటేష్, ముద్దాడ కృష్ణమూర్తి, విభూది సూరిబాబు, ఎస్వీ రమణమాదిగ, జామి భీమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

నందిగాం: కొత్తగ్రహారం, కాశీరాజుకాశీపురం, బడగాం, శారదాపురం, కొండతెంబూరుల్లో వెలుగు ఆధ్వర్యంలో ఓటుహక్కు వినియోగంపై సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.శివప్రసాద్ ఏపీఎం జాంబవతి, బీఎల్‌వోలు, వీవోఏలు పాల్గొన్నారు.

● **పాతపట్నం:** పాతపట్నం-3 పెద్దసరియాపల్లి వీవో పరిధిలో ఓటు హక్కుపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. హోలీ పురస్కరించుకుని ముగ్గులు రంగోళి రూపాల్లో ప్రదర్శనలు ర్యాలీలు నిర్వహించారు. వెలుగు ఏపీఎం మనో రత్నం,సీసీఎస్ మీనాక్షి, వీఓఏలు జోగారావు, లలిత కల్యాణి, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత


సెల్‌ఫోన్లను అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

పలాస: రైలులో చోరీకి గురైన సెల్‌ఫోన్లను పలాస రైల్వే పోలీసులు సోమవారం బాధితులకు అప్పగించారు. రైలులో ప్రయాణించే సమయంలో దొంగలు సెల్‌ఫోన్లు ఎత్తుకెళ్లినట్లు బాధితులు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు నియమించి దర్యాప్తు చేశారు. రూ.లక్ష విలువైన మొత్తం మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సెల్‌ఫోన్ల యజమానులు యువరాజు, లక్ష్మణరావు, తిరుపతిరావులను అందించారు. హెచ్‌సీ కోదండరావు, పోలీసులు ఎం.సంతోష్ కుమార్, బి.దేవేంద్రనాథ్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

మానవ హక్కుల మహిళా అవగాహన సంఘం జిల్లా చైర్‌పర్సన్‌గా శ్రీదేవి

శ్రీకాకుళం అర్బన్: ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘంలోని మహిళా విభాగం జిల్లా చైర్ పర్సన్‌గా లండ శ్రీదేవిని నియమించినట్లు ఆ సంఘ జిల్లా చైర్మన్ బొద్దూరు అరుణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే మండల మహిళా చైర్ పర్సన్‌గా చల్ల తుల సమ్మ, ఎచ్చెర్ల నియోజకవర్గ మహిళా చైర్‌పర్సన్‌గా రావాడ గాయత్రి నియమితులయ్యారు.

కొయ్యిరాళ్ల కూడలిలో టైర్లు చోరీ

ఎచ్చెర్ల: ఫరీద్‌పేట పంచాయతీ కొయ్యిరాళ్ల కూడలిలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఓ మెకానిక్ షెడ్‌లో టైర్లను ఎత్తుకుపోయారు. ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షెడ్‌లో ప్రవేశించి సుమారు రూ.15 వేలు విలువ చేసే ఒక కొత్త, ఆరు పాత టైర్లను చోరీ చేశారని షెడ్ యజమాని ఫయాజ్ తెలిపారు. పక్కనే ఉన్న సీసీ ఫుటేజీలో కూడా రికార్డు అయిందన్నారు. ఈ మేరకు ఎచ్చెర్ల పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు


మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి సుదర్శన్ దొర

ఇచ్ఛాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పక్కా ఏర్పాట్లు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుదర్శన్ దొర తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో తక్కు శాతం ఓటింగ్ పోలయిందని.. ఈసారి పెరిగేలా ఓటర్లను చైతన్యం చేస్తున్నట్టు తెలిపారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీతో పాటు ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలలో 85 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 299 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 200 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణకు 4,217 మంది ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. చెక్ పోస్టు వద్ద ప్రత్యేక నిఘా బృందాలు అప్రమత్తంగా ఉన్నాయని, నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5,313 మందిని బైండోవర్ చేశామన్నారు. ఎన్నికల ప్రచారానికి ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు వచ్చే నెల 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవని తెలిపారు. ఎవరైనా డబ్బులు తీసుకుని వెళ్తే రూ.50వేలు దాటితే సరైన పత్రాలు తప్పని సరని లేకుంటే మొత్తాన్ని సీజ్ చేయటంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా మీడియాలో వచ్చే పెయిడ్ ఆర్టికల్స్‌పై కూడా నిఘా పెట్టామన్నారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ అధికారులతో ఆర్వో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలవంచొద్దన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ శ్రీహరి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలి


మాట్లాడుతు ఆర్వో లక్ష్మణమూర్తి

రణస్థలం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలోని అన్ని చెక్ పోస్టుల వద్ద నిఘా పెంచి, తనిఖీలు ముమ్మరం చేయాలని ఆర్వో లక్ష్మణమూర్తి ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లోకల్ పోలీసు, ఎక్సైజ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీ చేసిన సమయంలో వాహనాల్లో మద్యం, డబ్బు, ఏవైన బహుమతులు పట్టుబడితే తక్షణమే సమాచారం ఇవ్వాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఇస్కాన్‌లో అలరించిన నృత్య ప్రదర్శనలు


వేంకటేశ్వరుని వైభవం నృత్య ప్రదర్శనలో..

శ్రీకాకుళం కల్చరల్: హోలీ పండుగ సందర్భంగా నగరానికి సమీపాన ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమాల్లో రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్య బృందం నృత్యాలు అలరించాయి. సాయంత్రం హారతి అనంతరం నిర్వహించిన నృత్యాల్లో వేణుగాన సమూహానం, వెంకటేశ్వరుని కల్యాణ వైభోగం తదితర ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. బృందంలో నేహా, వర్షిత, చాందిని, లలిత, హర్షిత, టి.శ్రీయశ్రీ, సుష్మ, ప్రవీణ, కల్టెజ్ఞా, నేహా, ప్రణీత, సిరి, నేహా, శ్రీలక్ష్మి శశి ప్రియ, దహిత ఉన్నారు.

ఘనంగా చక్రధర పెరుమాళ్ల డోలోత్సవం


ఆలయం వద్ద భక్తుల రద్దీ

కవిటి: బెజ్జిపుట్టుగ గ్రామంలోని చక్రధరపెరుమాళ్ల స్వామి డోలోత్సవం ఘనంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఒడిసా నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. యాత్ర అనంతరం కామదహన ఘట్టంతో ఈ ఉత్సవం ముగుస్తుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కవిటి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో..


వేణుగోపాల స్వామికి ఊయల సేవ

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగరంలోని నాగావళి నది ఒడ్డున కొలువైన ఉమారుద్ర కోటేశ్వరస్వామి ప్రాంగణంలోని ఉన్న వేణుగోపాల స్వామి డోలోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారిని వివిధ రకాల పూలు, నూతన వస్త్రాలతో అలంకరించారు. అనంతరం తిరువీధి, ఊయల సేవ నిర్వహించారు. కార్యక్రమంలో లలితా మండలి సభ్యులు, ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీరామ్మూర్తి శర్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పూజలు


గార: స్వామి వారికి పూజలు చేస్తున్న దృశ్యం

గార: దీపావళి గ్రామంలోని అయ్యప్ప ధర్మశాస్త్ర సన్నిధానంలో సోమవారం ఉదయం స్వామి వారి జన్మనక్షత్రం పూజలు నిర్వహించారు. తొలుత స్వామి వారికి విశేష పుష్ప అలంకరణ సేవ, కుంకుమ అర్చనలు నిర్వహించారు. సన్నిధానం గురుస్వామి జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి శ్రీరంగం మధుసూదనరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు అయ్యప్ప గురుస్వాములు భక్తులు, పెద్దలు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ప్రసాద వితరణ చేపట్టారు.

● **శ్రీకాకుళం కల్చరల్:** స్థానిక బలగలో ఉన్న ధర్మశాస్త్ర ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి, మహాలక్ష్మి జన్మ నక్షత్రం రోజు కావడంతో ప్రధానార్చకులు దేవరకొండ శంకర్‌నారాయణశర్మ, అర్చకులు మణిదీప్ శర్మ, కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి క్షీరాభిషేకం, విశేష పూజలు, మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజలు, శ్రీచక్రార్చన, మహా నివేదన వంటి పూజలు చేశారు. అయ్యప్ప, మహాలక్ష్మి అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు చేయించారు.


శ్రీకాకుళం కల్చరల్: పూజలు చేస్తున్న దృశ్యం

దేవీ ఆశ్రమంలో పౌర్ణమి పూజలు



ఎచ్చెర్ల: కుంచాల కురమయ్యపేటలోని దేవీ ఆశ్రమంలో సోమవారం పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజరాజేశ్వరి దేవీకి ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. శ్రీచక్రాల వద్ద కుంకుమ పూజలు జరిపించారు.

ఎద్దు పోయే ఆటో వచ్చే..



మెళియాపుట్టి: గతంలో బెల్లం తయారు చేయటానికి అవసరమైన చెరకు రసం తీసేందుకు గానుగకు ఎద్దును కట్టేవారు రైతులు. ఈ గానుగలో చెరకు గెడలను పెడితే ఎద్దు చుట్టూ తిరుగుతుండేది. అప్పుడు చెరకు రసం వచ్చేది. దీంతో బెల్లం తయారు చేసేవారు. ప్రస్తుతం ఎద్దుకు బదులుగా ఆటోను వినియోగించి బెల్లం తయారు చేస్తున్నారు. ఈ దృశ్యం సాలిపాలేం గ్రామంలో సోమవారం కనిపించింది.

జగన్‌రెడ్డి పాలనలో ఇరవై ఏళ్లు వెనక్కి

● **టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్**


బూర్జ: అవగాహన కల్పిస్తున్న కూన రవికుమార్

బూర్జ: జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందని ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం డొంకలపర్త గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్‌ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పలు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మాజీ జడ్పీటీసీ ఆనేపు రామకృష్ణ, ఉమ్మడి పార్టీల నాయకులు కొల్ల జయరాం, సేపాన రమేష్, పేరాడ సూరపునాయుడు, పిల్లా జగన్, గోవిందరావు, రాంజీ, గోపి, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు రక్షణ కరువు: గొండు శంకర్


నిరసన తెలుపుతున్న శంకర్, తదితరులు

అరసవల్లి: జగన్ రెడ్డి అరాచక పాలనలో రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల వారి ప్రాణాలకు రక్షణ కరువైందని ఎన్డీఏ కూటమి శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలి వద్ద ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ప్రభుత్వ దుర్మార్గ పాలనపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. సీఎం స్వంత జిల్లాలోనే సాధారణ చేనేత కార్మి కుని భూముల ఆక్రమణతో కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రా న్ని డ్రగ్ ఆంధ్రాగా మార్చిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బొనిగి భాస్కరరావు, నాయకులు పాండ్రకి శంకర్, రెడ్డి గిరిజా శంకర్, అంబటి లక్ష్మీరాజ్యం, నాగేంద్రయాదవ్, మూకళ్ల శ్రీను, దేశళ్ల విస్సు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ క్యాపిటల్‌గా మార్చేశారు..

● **ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

కవిటి: రాష్ట్ర రాజధాని విశాఖ అని చెప్పిన జగన్ రెడ్డి.. చివరికి డ్రగ్ క్యాపిటల్‌గా మార్చారని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. రామయ్యపుట్టుగలో తన స్వగృహం వద్ద సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజధాని పేరు చెప్పిన జగన్‌రెడ్డి విశాఖ కేంద్రంగా డ్రగ్స్‌ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు చేసి వాటిని టీడీపీ పైకి నెట్టివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీసీలను టార్గెట్ చేసి వేధించడమే జగన్ పాలన అని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి స్వంత జిల్లాలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్‌రెడ్డి బాధ్యత వహించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈయనతో పాటు నేతలు బి.రమేష్, ఎస్.చంద్రమోహన్, ఈశ్వర్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

వంశధార ప్రధాన కాలువే

● **అభివృద్ధికి నోచుకోని వైనం**

సరుబుజ్జిలి: మండలంలో ప్రవహిస్తున్న వంశధార కుడి ప్రధాన కాలువ అధికారుల నిర్లక్ష్యంతో నేడు పిల్ల కాలువను తలపిస్తోంది. మండల కేంద్రం సమీపంలో ఉన్న రెండు ప్రధాన రహదారులను ఆనుకొని ఈ ప్రధాన కాలువ ప్రవహిస్తుంది. అటుగా వెళ్తున్న వాహనదారులు కాలువ పరిస్థితిని చూసి వంశధార అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు. ముఖ్యమంగా హిరమండలం నుంచి ప్రారంభమైన ఈ కుడి కాలువపై గత ప్రభుత్వం ఏటా నిధులు వెచ్చించి పూడికతీతలు చేపడుతూ రైతులకు ఎటువంటి ఆటంకం లేకుండా సాగునీరు అందించేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి నిధులు కేటాయించకపోవడంతో గత నాలుగేళ్లుగా ప్రధాన కాలువతో పాటు పిల్ల కాలువలు కూడా గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలతో నిండిపోయి పంట పొలాలను తలపిస్తున్నాయి. దీంతో నీటి ప్రవాహం తగ్గిపోవడంతోపాటు వివిధ రకాల విషసర్పాలు, క్రిమి కీటకాలకు నిలయంగా మారి కాలువ పరిసర ప్రాంతాల్లో పంట పొలాలకు వెళ్లే రైతులు భయాందోళనకు గురవుతున్నారు.


పిల్ల కాలువను తలపిస్తున్న వంశధార ప్రధాన కాలువ